

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 4, జూలై 2025

6 పేజీలు




# అభివృద్ధికి టీడీపీ బ్రాండ్... టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్





ప్రజలకు దగ్గరగా ఉన్న వారే నాకు దగ్గరగా ఉంటారు

**కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

శాంతిపురం మండలం జూలై 03 మనం న్యూస్ ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేటశారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటి ప్రచారం కార్యక్రమ నిర్వహణపై చంద్రబాబు కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. " పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరు అంతా పాలుపంచుకోవాలి, నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటి సారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేటప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే.

నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం.. ఫలితం కూడా డబుల్ గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే, అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ, నన్యాల్ వంటి వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం. హంద్రీ-నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి." అని చంద్రబాబు చెప్పారు.

**టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి**

"ప్రజలకు దగ్గరైన వారు నాకు దగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి. టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5-6 శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం." అని టీడీపీ అధినేత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



చంద్రగిరి జూలై 3 మనం న్యూస్ : శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణవేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవాన్ని శ్రీవారి మెట్టు సమీపంలో గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బల్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు . ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# సేవారంగం బలోపేతంతోనే తిరుపతి అభివృద్ధి

**ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య**



సేవారంగం బలోపేతంతోనే తిరుపతి సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ సమావేశం గురువారం ఉదయం కార్పోరేషన్ సమావేశమందిరంలో ఛైర్మన్ అయిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. వికసిత్ భారత్ 2047 నాటికి నియోజకవర్గం ఏవిధంగా ఏఏ రంగాల్లో అభివృద్ధి జరుగుతుందనే అంచనాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వార్డు కార్యదర్శులు వివరించారు. 2029 నాటికి 10 మార్గదర్శకాల అమలుతో తిరుపతి అభివృద్ధిలో కీలక మైలురాయిని చేరుకోవడం సాధ్యమని కమిటీ వైస్ ఛైర్మన్, కన్వీనర్, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. జీరో పావర్టీని సాధించడం కోసం పి-4 విధానాన్ని అమలు చేయడంలో మార్గదర్శకులదే కీలకమని ఆమె చెప్పారు. మార్గదర్శకులకు తోడు బంగారు కుటుంబీకులను సమావేశానికి ఆహ్వానించారు. దీంతో నేరుగా బంగారు కుటుంబ సభ్యుల ఆవేదనను మార్గదర్శకులు విని తమ వంతు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. తిరుపతి నియోజకవర్గంలో ఏడువేల మంది బంగారు కుటుంబాలను గుర్తించారు. స్వర్ణాంధ్ర 2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నిర్ణయించి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను తయారు చేశారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. టూరిజం అభివృద్ధితో నియోజకవర్గం అభివృద్ధి ముడిపడి ఉందని ఆయన చెప్పారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్ గా తిరుపతిని మరింతగా అభివృద్ధి చేయాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం, విజయవాడలకు ధీటుగా తిరుపతిని అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ లు కట్టుబడి ఉన్నారని ఆయన చెప్పారు. తిరుపతిలో నూతన రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో పాటు త్వరలో ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ నిర్మాణం పనులకు టెండర్స్ ను ప్రభుత్వం పిలవనున్నట్లు ఆయన చెప్పారు. పుణ్యక్షేత్రమే కాకుండా విద్యాకేంద్రంగా బాసిల్లుతున్న తిరుపతిలో ఐటి సెక్టార్ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనేది తన ఆకాంక్ష అని ఆయన తెలిపారు. రేణిగుంట - చంద్రగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చినట్లు కమిషనర్ మౌర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ లు, ఏసిపి లు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ నిఘా నేత్రములో పుణ్యక్షేత్రం



శ్రీకాళహస్తి జూలై 3 మనం న్యూస్: ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రముగా పేరుగాంచిన శ్రీ కాళహస్తి పుణ్యక్షేత్రానికి ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి భక్తులు స్వామి అమ్మ వాళ్ళ దర్శనానికి అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు ఈ నేపథ్యంలో పట్టణంలో మత్తు కి బానిసైనా యువత పెడదారిన పడుతున్నారు దీని అరికట్టేందుకు డి.ఎస్.పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో సిఐలు గోపి నాగార్జున రెడ్డి పట్టణంలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు మందుబాబులు సైతం కట్టడి చేస్తూ ఎప్పటికప్పుడు శాంతి భద్రతను కాపాడటంలో ముందంజలో ఉన్నారు అని చెప్పవచ్చు సమస్తాత్మక ప్రాంతాలను గుర్తించి తన సిబ్బందితో సిఐలు ఎప్పటికప్పుడు వాకప్ చేస్తూ అట్టి ప్రాంతాలపై నిత్యం నిఘా నేత్రాలతో పరిరక్షిస్తున్నారు పట్టణంలో శాంతిభద్రతలకు ఎటువంటి ఆటంకం కలపకుండా గంజాయి మత్తు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలతో ముందుకెళుతూ పట్టణ ప్రజలతో భేష్ అనిపించుకుంటున్నారు .

# కూటమి ప్రభుత్వ సుపరిపాలన వివరిస్తూ.. ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే గురజాల..

**యోగక్షేమాలు అడుగుతూ... ప్రభుత్వ విజయాలను తెలియజేస్తూ..**

**చిత్తూరులో మొదటి రోజు అట్టహాసంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ " ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమం**





(చిత్తూరు,జూలై02,మనం న్యూస్) : కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరించారు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి.. అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలతో పాటు.. చిత్తూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా బుధవారం చిత్తూరు నగరపాలక పరిధిలో ఎం.అగ్రహారం, మురుకంబట్టు, టి చవటపల్లి, దొడ్డిపల్లి, కట్టమంచి ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లారు. మొదటిరోజు కార్యక్రమాలను ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు, చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు సీఆర్ రాజన్, మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, నియోజకవర్గ పరిశీలకులు సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులతో కలిసి దొడ్డిపల్లి సప్త కనికలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం నిధులతో లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి వద్ద మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఎం అగ్రహారం, చవటపల్లిలో నీటి సమస్యను మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సత్వరం బోరు తవ్విస్తామన్నారు. చవటపల్లిలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక పాఠశాల, వార్డు సచివాలయాలను సందర్శించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా నాయకులు వి.సురేంద్ర కుమార్, కాజూరు బాలాజీ, త్యాగరాజులు, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ కమిటీల సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విష జ్వరముతో మృతికి స్పందిస్తూ ఇంద్రమ్మ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంపు....

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్**

చంద్రగిరి జూలై 3 మనం న్యూస్ : విష జ్వరముతో జాస్మిన్ మృతికి స్పందిస్తూ ఇంద్రమ్మ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ మరియు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూపు కుమార్, చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి కుసుమ మరియు డాక్టర్ ఆర్ శిరీష ఆధ్వర్యంలో విష జ్వరంతో జాస్మిన్ మృతి చెందారు. ఇందులో భాగంగా ఇంటింటి ఫీవర్ సర్వే చేశారు. ఈ సర్వేలో విష జ్వరాలు కేసులు లేవని నిర్ధారించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలని అదేవిధంగా దోమతెరలు వాడాలి, ఇట్టి పరిసరాలను పరిశుభ్రతగా పాటించాలి, వేడి ఆహారం తీసుకోవాలి, ప్రజలకు ఆరోగ్య విద్య బోధించారు. జ్వరం వచ్చినప్పుడు కాంచి చల్లార్చిన నీటిని తాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సెల్వియా, శివయ్య, ఈశ్వరయ్య, రామాంజనేయరెడ్డి, వెంకటమ్మ, వాసుదేవ, శ్యామల, గంగయ్య, ఏఎన్ఎంఎస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# వరల్డ్ మెకానిక్ డే ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి, జులై 03,మనం న్యూస్. శ్రీకాళహస్తి లో గురువారం వరల్డ్ మెకానిక్ డే ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. ప్రారంభించారు. శ్రీ కాళహస్తి మెకానిక్ యూనియన్ తరపున ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీలో పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మెకానిక్ ల నుద్దేశించి మాట్లాడారు.

# చిల్లిగవ్వ ఇవ్వని వ్యక్తులు పీ4పై విమర్శలా

# విభిన్న ప్రతిభావంతులు13 మందికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ

**కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి రాందాస్ అత్వాలే , మంత్రి. ఎంపీ. ఎమ్మెల్యే వారి ఆధ్వర్యంలో పంపిణ**





చిత్తూరులోని పి.వి.కె.యన్. డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కేంద్రమైన చిత్తూరు ఆర్ అండ్ బి అతిథి గృహానికి విచ్చేసిన కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి రాందాస్ అత్వాలే గారికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డిగారితో కలిసి సాదర స్వాగతం పలికిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు. చిత్తూరులోని పి.వి.కె.యన్. డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమాన్ని కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి శ్రీ రాందాస్ అత్వాలే గారు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి గారితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసే ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు చిత్తూరులోని పి.వి.కె.యన్. డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి శ్రీ రాందాస్ అత్వాలే గారు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి గారితో కలిసి ప్రత్యేక ప్రతిభావంతులకు వీల్ చైర్లు, కృత్రిమ అవయవాలను పంపిణీ చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీ గురజాల జగన్ మోహన్ గారు

## నేడు మహాత్మా జోతిబా ఫూలే చే భారతదేశ చరిత్రలోనే

# తొలిసారిగా శూద్రులు కోసం పాఠశాల ప్రారంభించబడిన రోజు

పలమనేరు, మనం న్యూస్, జూలై 3: నాతోరా సంశయాత్ముడా ఒకప్పుడుమను ఆజ్ఞలతో హీనస్థితిని పొందినవాడావిద్య నీకు సంతోషాన్ని నేర్పుతుందిలి జోతి చెప్తున్నాడు దృఢనిశ్చయంతో మహాత్మా జోతిరావు పూలే పై విధంగా మనుస్మృతిపై పంతం చేసి బహిరంగంగా అన్నారు మన భారతదేశంలో సనాతన ధర్మం, హిందూ మతం అంటూ గొప్పలు చెప్పుకునే అర మెదడు గాళ్ళు ఈ మధ్య ఎక్కువైపోతున్నారు. ఈ అర మెదడు గాళ్ళు ఏ మాత్రం అసలు చరిత్రను చదవరు. కనీసం ఓ యూనివర్సిటీలో పిజీ కూడా చేయకుండా మూర?త్వంతో ఉన్మాదంతో ఊగిపోతుంటారు. ఇలా వాళ్ళను తయారు చేస్తున్నవాళ్ళు ఆర్ ఎస్ ఎస్–బిజెపి బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ కులాలు వాళ్ళు మరియు ఎగువ శూద్రులలో కొందరు కమ్మ, రెడ్డి, వెలమలు కలిసి బిసీలను బాగా హిందూ మతం పేరుతో ఉన్మాదులుగా తయారు చేసేసారు. అసలు చరిత్ర గానీ, వాస్తవాలు గానీ, సైన్స్ గానీ ఇంక అవసరం లేదు. హిందూ మతమే గొప్పది. అంతా హిందూమతమే అంటూ ఇంకేం ఆలోచించనీయకుండా తయారు చేసి, వాళ్ళ ప్రయోజనాల కోసం మెజారిటీ ప్రజలను మలుచుకుంటున్నారు. కాబట్టి అరమెదడు గాళ్ళు అయిన ఓ శూద్ర, అతిశూద్ర ప్రజలారా వాస్తవాలు తెలుసుకోండి మన దేశంలో మూడు వేల సంవత్సరాలకు ముందు సమాజంలో కింది వర్గాల వాళ్ళు పాఠశాలకు వెళ్ళి చదువుకునే పరిస్థితి లేదు. విదేశీ ఆర్యులు వలన వర్ణ వ్యవస్థ ప్రవేశపెట్టబడింది. మనుస్మృతి అనే గ్రంథాన్ని రచించి దాని ప్రకారం సమాజంలో నాలుగు వర్ణాలు ప్రవేశ పెట్టారు. ఐదవ వర్ణం పంచములు అని పేరుతో ఊరికి దూరంగా నెట్టేసి వాళ్ళను అస్పృశ్యత పేరుతో మానవ హక్కులు లేకుండా చేశారు. కేవలం త్రివర్ణాలు అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాలు మాత్రమే చదువుకోవాలని మనుస్మృతి చెబుతోంది. మహిళలు ఏ వర్ణం వారైనా సరే చదువుకోవడం మనుస్మృతి ప్రకారం నేరం. అలాంటి అమానవీయ మనుస్మృతి అమలుజరిపారు. శూద్రులు ఆయుధం ధరించరాదని శాసనాలు అమలుజరిపారు. భారతీయ సమాజం ఇలా ముక్కలు చేయడంతో బ్రిటిష్ వారు ఈ దేశంలో రావడానికి మార్గం సులువైంది. దానికి తోడూ ఈ ఆర్య వర్ణాల వారు బ్రిటిష్ వారిని ఎదిరించడానికి సిద్ధ పడకపోగా వాళ్ళతో కలిసి మనదేశంలో ప్రజలను దోచుకోవడానికి పన్నాగం పన్నారు. శూద్రులకు ఆయుధాలు ఇవ్వకపోవడంతో బ్రిటీష్ వారికి మన స్వదేశీ రాజ్యాలను జయించడం తేలిక అయింది. ఇక ఆర్యులు బ్రిటీష్ వారితో భాగస్వామ్యం వహించి ఈ దేశంపై పెత్తనం చేయడానికి సహకారాన్ని అందించారు. ఇలాంటి నేపధ్యంలో బ్రిటిష్ వారు అందరికీ విద్యను ప్రవేశ పెట్టడంతో ఆర్యులైన బ్రాహ్మణులు ఏకమై మనుస్మృతిని కాపాడుకోవడం కోసం దేశభక్తి ముసుగులో స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించారు. ఇది పసిగట్టలేని అమాయక మెజారిటీ శూద్రాతిశూద్రులు, ఈ దేశ ముస్లింలు ప్రాణత్యాగాలకు సైతం వెనుకాడకుండా స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొన్నారు. ఆర్యబ్రాహ్మణ శక్తులు అధికారమే పరమావధిగా తమ స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేశారు. లిమహాత్మా జోతిరావు పూలే కానీ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు కానీ అందుకే కృత్రిమ మైన ఈ స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొనలేదు. దానికన్నా ముందు ఈ విదేశీ ఆర్య బ్రాహ్మణ వాదులపై పోరాటం చేశారు. మనుస్మృతి అంతం కోసం పోరాటం చేశారు. లి జూలై 3 వ తేదీన 1851వ సంవత్సరం లో మహాత్మా జోతిరావు పూలే బుధవార్ పేటలో అన్నా సాహెబ్ చిప్లంకరు వాడలో ఎనిమిది మంది బాలికలతో బాలికల పాఠశాల స్థాపించారు. కొద్దిరోజులలోనే ఈ బాలికల పాఠశాలలో 48 మంది బాలికలు చేరారు. మహాత్మా జోతిరావు పూలే తన భార్య సావిత్రి బాయి పూలేలు కలిసి ఈ పాఠశాలలో పాఠాలు బోధించారు. ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదుర్కొంటూనే పూలే దంపతులు బాలికల కోసం, శూద్రులు, అతిశూద్రుల కోసం పాఠశాలలు ప్రారంభించారు. భారత చరిత్రలోనే గొప్ప మహత్తర కార్యం మహాత్మా జోతిరావు పూలే, సావిత్రి బాయి పూలేలు చేశారు. ఏ జాతులు వారికైతే మనుస్మృతి పేరు తో చదువుకోరాదని ఆంక్షలు పెట్టారో ఆ శూద్రాతిశూద్రులు ,మహిళలు కోసం మహాత్మా జోతిరావు పూలే, సావిత్రి బాయి పూలేలు అహర్నిశలు శ్రమించి వాళ్ళకు పాఠశాలలు ద్వారా, రాత్రి బడులు ద్వారా, అనాథ శరణాలయాలు స్థాపించి, వితంతు శరణాలయాలు స్థాపించి వాళ్ళ బతుకులు మార్చారు. దుర్మార్గపు మనుస్మృతిని ధిక్కరించారు. ఎలాంటి ఆస్తులు ,భూములు, గవర్నమెంట్ ఉద్యోగం లేకుండానే మహాత్మా జోతిరావు పూలే, సావిత్రి బాయి పూలేలు ఈ దేశంలో ఉన్న మెజారిటీ శూద్రులు ,అతి శూద్రులు,మహిళలు కోసం తమ జీవితాలను త్యాగం చేసి ,సమయాన్ని వెచ్చించి, కష్టాలు పడుతూ పని చేశారు. ఆనాడు ఆ దంపతులు చేసిన కృషి, త్యాగాలు, పోరాటాలు వలనే సమాజంలో మార్పులు వేగవంతమై అందరికీ చదువు వచ్చింది, మహిళలు చదువుకోవడం జరుగుతుంది. మనుస్మృతి గనుక ఇంకా ఉండి ఉంటే మన సమాజం ఇంకా వెనక్కి వెళ్ళిపోయేది. మూరు?లుగా మతం మత్తులో ఉన్మాదులుగా మారుతున్న భారతీయ ప్రజలలో చైతన్యం కలుగు గాక. మనువాద భావజాలంలో ఉన్న భారతీయుల మెదడుకు బ్రాహ్మణ వాదులు ,ఆర్ ఎస్ ఎస్ ,బిజెపి శక్తులు వేసిన సంకెళ్ళ నుండి విముక్తి కలగాలి అంటే మహాత్మా జోతిరావు పూలే గులాంగిరి ,బాబాసాహెబ్ అంబేడ్కర్ వ్రాసిన హిందూ మతంలో చిక్కుముడులు అన్న పుస్తకాలు చదవాలి.

చారిత్రక సత్యాలను దాచి సనాతన ధర్మం, హిందూ మతం అంటూ మనల్ని మోసగిస్తున్నారు. తద్వారా దోపిడీ చేయడం ,అధికారం, హోదా ,సంపద పొందడం ఆర్యులైన మనువాదుల విధి. అందువల్ల అసలైన చరిత్రను మన మూలాలను తెలుసుకోవడానికి మనం నిరంతరం ప్రయత్నం చేయడం మన విధి. మహాత్మా జోతిబా పూలే రచనలు చదవండి చదివించండి.

# డిమాండ్‌కు తగ్గ పంటలు వేయండి

**మామిడి రైతులు- పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలి**

**మామిడి కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని పరిశ్రమలకు ఆదేశం**

**అదనపు ధర ఇచ్చిన ప్రభుత్వానికి మామిడి రైతుల ధన్యవాదాలు**

**ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు పల్ప్ పరిశ్రమలతో ముఖ్యమంత్రి సమావేశం**







కుప్పం జూలై 3 మనం న్యూస్: మామిడి రైతులు పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. గురువారం కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం,కడపల్లిలోని తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, ప్రాసెసింగ్ యూనిట్లతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి తక్షణం మామిడి కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని ప్రాసెసింగ్ , పల్ప్ పరిశ్రమలను సీఎం ఆదేశించారు. అదే సమయంలో పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. మామిడి రైతులకు భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యా లేకుండా ప్రభుత్వం వైపు నుంచి కార్యాచరణ చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. మరోవైపు ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోడానికి స్థలం లేదని పల్ప్ పరిశ్రమలు మామిడిని కొనుగోలు చేయటం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల అన్ లోడింగ్ కోసమే 3-4 రోజుల సమయం పడుతోందని ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణం ఉత్పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రల ప్రతినిధులకు సూచించారు. మరోవైపు పాకిస్తాన్ , ఆఫ్రికన్ దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని , యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని మ్యాంగో పల్ప్ పరిశ్రమలు, ఎగుమతిదారులు సీఎం కు తెలియచేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా మాట్లాడాలని సీఎంకు విన్నవించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జీఎస్టీ తగ్గింపు పై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని.. మరోమారు దీనిపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరాకు 6-12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని రైతులకు మంచి ధర రావాలని అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమకు వయబిలిటీ రావాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో మామిడి పండించండి

మామిడి పంటలో ఎరువులు పురుగుమందులు వాడకుండా అత్యుత్తమ విధానాలను అనుసరించాలని సీఎం చంద్రబాబు రైతులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అంతా నేచరల్ ఫార్మింగ్ దిశగా అడుగులేస్తోందని.. మ్యాంగో రైతులు క్రమశిక్షణతో ఎరువులు , పురుగుమందుల వాడకం తగ్గించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెస్టింగ్ , ట్రేసింగ్, సర్టిఫికేషన్ వచ్చిందని .. మన ఉత్పత్తులు అమ్ముడు పోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలు వారి సామర్థ్యానికి తగినట్టుగా రైతుల నుంచి మామిడి కొనుగోలు చేయాలని.. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు రూ.8 ధర చెల్లించి కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాయలో పడొద్దని సీఎం రైతులకు హితవు పలికారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశంలో 33 మంది మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, రైతులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లాలో 30 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు పని చేస్తున్నాయని, వారి కంబైన్డ్ కెపాసిటీ 7,000 మెట్రిక్ టన్నులు కాగా 6,500 మెట్రిక్ టన్నులు సేకరించడం జరుగుతోందన్నారు. ఇప్పటి వరకూ 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి రావాల్సి ఉందని సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ మరియుఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎం పి డా. దగ్గుమళ్ళ ప్రసాద్,రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, జెసి జి. విద్యాధరి,కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, చిత్తూరు,పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పివిస్ మునిరత్నం , హార్టికల్చర్ డీడీ మధుసూదన్ రెడ్డి, మామిడి రైతులు, తదితరులు పాల్గొన్నారు

# విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ వైపు విద్యార్థుల చూపు

**అడ్మిషన్ల కోసం ఆసక్తి**






కురబలకోట, జూలై 3, మనం న్యూస్ :ఇంజినీరింగ్, ఎంబీఏ చదవాలనుకునే వారికి ఆంగళ్లు మార్గంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ఉత్తమమైనదిగా పేరుపొందింది. ఏఐఎంఎల్, ఏఐడీఎస్, సీఎస్సీ, సీఎస్ టి, సీఎస్, ఇసిఇ, ఈఈఈ, మెకానికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్ కోర్సులు ఉన్నాయి. అత్యాధునిక ల్యాబ్ సౌకర్యం ఉంది. అటానమస్ హోదా ఉంది. అనుభవజ్ఞులైన ఫాకల్టీ ఉన్నారు. వివిధ కార్పొరేట్ కంపెనీలతో బలమైన నెట్వర్క్ ఉంది. అంతర్జాతీయ యూనివర్శిటీలు, పరిశ్రమలతో ఎంఓయు ఉంది. ఉత్తమ తరగతి గదులు ఆపై అత్యుత్తమ హాస్టల్ వసతి సౌకర్యాలు ఉన్నాయి. క్యాంపస్ సెలక్షను విరివిగా నిర్వహిస్తారు. కళాశాలలో ఇంజినీరింగ్, ఎంసిఏ, ఎంబీఎలో కోర్సు చేరితే చాలు ఉద్యోగం గ్యారంటీ అన్న పేరు ఉంది. నాణ్యత, నవ్యతలో రాజీలేని యాజమాన్యం విశ్వం ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా కళాశాల అభివృద్ధి చెందుతోంది. క్యాంపస్ కూడా ఆహ్లాదకరంగా ఉంది. డాక్టరేట్ ప్రొఫెసర్లు అధికంగా ఉన్నారు. దీంతో ఇంజినీరింగ్, ఎంబీఏలో చేరదలచిన వారు విశ్వం కళాశాల వైపు చూస్తున్నారు. పైగా స్వయం కృషితో పైకొచ్చిన రైతు బిడ్డ, ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణలో ప్రావీణ్యుడుగా పేరు తెచ్చుకున్నారు. సువిశాలమైన గ్రాండ్ ఉంది. ఎక్కడా లేని విధంగా అత్యాధునిక స్పోర్ట్ మైదానం ఈ కళాశాల ప్రత్యేకత. ఏ విధంగా చూసినా ఇంజినీరింగ్, ఎంబీఏ చదివే విద్యార్థులకు విశ్వం కళాశాల ఉత్తమ మైనదిగా కన్పిస్తోంది. చదివితే విశ్వంలో చదవాలి మంచి భవిష్యత్తు ఉంటుందన్న గురి అందరిలో కనిపిస్తోంది. బ్రాండ్ ఇమేజ్ ఉంది. గుడ్ ఫ్యాకల్టీ, నాణ్యమైన విద్య, వసతి, సౌకర్యాలు బాగున్నాయి. టాప్ కళాశాలల్లో ఒకటిగా ఇది కూడా పేరు పొందింది. దీంతో ఇక్కడ చేరడానికి విద్యార్థులు ఎక్కువ మక్కువ చూపుతుండడం విశేషంగా మారింది.

## పూతలపట్టులుతాగుబోతుల వీరంగం



పూతలపట్టు జూలై 3 (మనం న్యూస్): మండల కేంద్రమైన పూతలపట్టులోని హైవే పై ఇద్దరి యువకులు మద్యం మత్తులో హల్చల్ చేశారు స్థానికుల వివరాల మేరకు బుధవారం రాత్రి ఇద్దరు యువకులు మద్యం తాగి రోడ్డు పక్కన ఆపి ఉంచిన ద్విచక్ర వాహనాన్ని కారుతో ఢీకొట్టారు వారిని ప్రశ్నించినందుకు ద్విచక్ర వాహనం దారులను చితకబాదారు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు ఈ ఘటనపై పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు

## పర్యవేక్షణా లోపమే సీపీఎం



శ్రీకాళహస్తి జూన్ 3 మనం న్యూస్: అధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య విమర్శించారు. గురువారం ఉదయం జెర్రి పడిన ఉప్మా తిని అస్వస్థకు గురై స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ ఉమెన్స్ హాస్టల్ ఇంటర్ విద్యార్థినులను సీపీఎం నేతలు పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెనూని మార్చిందే కానీ, అధికారుల తీరును కాదని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని రోజుకో అధికారి తనిఖీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎవరూ అడుగులు వేయడం లేదని మండిపడ్డారు. పది రోజుల కిందట బీసీ బాలుర హాస్టల్లో విషాహారం తిని 16 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారనీ, నాలుగు రోజుల కిందట జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉడకని వెజిటబుల్ బిర్యానీ తినలేక విద్యార్థులు అర్థాకలితో అలమటించిన సంఘటనలు చేసుకున్నాయని గుర్తు చేశారు. ఆ రెండింటిని మరువకనే మరో బీసీ హాస్టల్లో జెర్రీ పడిన ఉప్మాను విద్యార్థినులకు అందజేయడం దురదృష్టకరమన్నారు. ఇదంతా ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కారణంగానే జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలోని సంక్షేమ హాస్టలన్నిటినీ దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారనీ, జరుగుతున్న సంఘటనలకు ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసే భోజన నాణ్యత మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా దేవరకొండ ఫ్యాన్స్



శ్రీకాళహస్తి జులై 3 మనం న్యూస్: గీతా గోవిందం సినీ హీరో దేవరకొండ నెల్లూరు జిల్లా ఫ్యాన్స్ అధ్యక్షులు కిరణ్ అనారోగ్య కారణంగా మృతి చెందిన సంఘటన తెలుసుకున్న ఫ్యాన్స్ ఎల్ పి ఫౌండేషన్ అధినేత లోకేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని చేశారు వారి కుటుంబ సభ్యులకు ఏ సమస్య వచ్చినా మేమున్నామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో నితీష్ లీలా రమేష్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధ మహిళకు అందని రేషన్ సరుకులు

**చౌక దుకాణం వద్దకు కాలి నడక న వెలుతున్న వీడియో వైరల్**



మొలకలచెర్వు, జూలై 3,మనం న్యూస్: ములకలచెరువు మండలం బుద్దలవారిపల్లెకు చెందిన వృద్దురాలు ఎల్లప్ప భార్యకు వారి డీలర్ రేషన్ సరుకులు ఇంటికి ఇవ్వలేదు. దీంతో ఆ వృద్దురాలు పొరుగు గ్రామం కాలవపల్లిలో ఉండే చౌక దుకాణం వద్దకు కాలినడకన బయలుదేరింది. దారి మధ్యలో ఓ గ్రామస్తుడు గమనించి ఆమెను పలరించాడు. ఆమె చెప్పిన మాటలు విని వీడియోతీసి సోషల్ మీడియా గ్రూపులో పోస్టు చేశాడు. ఆ వీడియో గురువారం వైరలయింది. తనకు భర్త లేడనీ.. కొడుకు ఉన్నా పట్టించుకోడని, బియ్యం కోసం చౌక దుకాణం వద్దకు వెళ్లాలని రెండు గంటలుగా నడుస్తున్నట్లు తెలిపింది. అధికారులు స్పందించి 26 నుండి 30 తేదీలోపు రేషన్ సరుకులు వృద్దులు, దివ్యంగులకు డీలర్లు చేర్చే ఏర్పాటు చేయాల్చి ఉంది. లేకుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించే కొందరి డీలర్ల కారణంగా టీడీపీ ప్రభుత్వం అపవాదం మూట గట్టు కోవాల్చి ఉంటుంది.

## గోరుముద్ద పోయే.. జెర్రీ ముద్ద వచ్చే

**బీసీ విద్యార్థులపై సీత కన్ను.. కన్నెత్తి చూడని జిల్లా కలెక్టర్**

**విద్యార్థులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



శ్రీకాళహస్తి జులై 3 మనం న్యూస్: బిసి వసతి గృహాలలో విద్యాభ్యాసం చేస్తున్న బీసీ విద్యార్థులు అంటే అధికారులకు నాయకులకు చిన్న చూపుగా వ్యవహరిస్తున్నారని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు మొన్నటికి మొన్న బీసీ బాలుర వసతి గృహంలో 16 మంది విద్యార్థులకు అల్పాహారంలో పులిసిన పిండితో ఇడ్లీ పెట్టడం వల్ల ఫుడ్ పాయిజన్ తో హాస్పిటల్లో చేరి తల్లిదండ్రులకు ఆందోళన కలిగించారు తమ పిల్లలు వసతి గృహాలలో ఉండి విద్యను అభ్యసిస్తున్నారని ఎంతో నమ్మకంతో ఉంటే బీసీ హాస్టల్ లో పరిస్థితులు మరి దారుణంగా ఉన్నాయన్నారు ఈరోజు ఉదయం విద్యార్థులకు అల్పాహారంగా ఉప్మా పెట్టగా అందులో జెర్రీ కలిసిన ఉప్మాను తిన్న విద్యార్థులు అస్వస్థకు గురై చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ తరలించారు ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ గాని అధికారులు గానీ బిసి వసతి గృహాల పై కన్నెత్తి చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి ఆస్పత్రి వైద్య అధికారులతో మాట్లాడారు కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నం వాసు నాయుడు గిరిధర్ రెడ్డి సురేష్ రాయల్ పటాన్ ఫరీద్ ఖాన్ జీవీకే రెడ్డి శివ జై కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శివయ్య ను దర్శించిన సినీ కెమెరామెన్



శ్రీకాళహస్తి జూలై 3 మనం న్యూస్: శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత వాయు లింగేశ్వర స్వామిని ప్రముఖ సినీ చాయాగ్రాహకుడు (కెమెరామెన్) దర్శకుడు నిర్మాత రచయిత ఎస్ గోపాల్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు దర్శనానంతరం మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేద పండితులతో ఆశీర్వచనం పలికి స్వామి అమ్మ వాళ్ళ తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీకృష్ణ ద్రౌపదీ సమేత ధర్మరాజులు పురవీధుల్లో ఊరేగింపు

శ్రీకాళహస్తి జూలై 3 మనం న్యూస్: శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు ఉదయం శ్రీ కృష్ణ శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఉత్సవ మూర్తులకు విశేషంగా అలంకరించి పట్టణ వీధులలో ఊరేగించారు ముందుగా పోతురాజు పోతుండగా స్వామి అమ్మవార్లు ధర్మరాజుల ఆలయానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మేధో దక్షిణామూర్తి కి విశేష పూజలు



శ్రీకాళహస్తి జూలై 3 మనం న్యూస్: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దక్షిణామకముగా వెలసి ఉన్న శ్రీ మేధో దక్షిణామూర్తి కి గురువారం ఆలయ వేద వేద పండితులు విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు ముందుగా కలశ పూజ నిర్వహించారు అనంతరం శ్రీ మేధా దక్షిణామూర్తికి వివిధ సుగంధద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు అనంతరం స్వర్ణ కవచాలతో వివిధ పుష్పాలతో అతి రమణీయమ్మగా అలంకరించి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు.

## బంగారు తిరుచ్చి పై ఊరేగిన శ్రీ సూర్యనారాయణ స్వామి



తిరుచానూరు, జూలై 04 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారు గురువారం బంగారు తిరుచ్చి పై తిరుమాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం హస్త నక్షత్రము సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ లు రమేష్,ప్రసాద్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కిరాత వైష్ణవి గా అమ్మవారు



చౌడేపల్లి జూలై 3 మనం న్యూస్: చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో వారాహి నవరాత్రుల్లో భాగంగా ఏడవ రోజున అమ్మవారు శ్రీ కిరాత వైష్ణవి గా దర్శనమిచ్చారు అమ్మవారిని దర్శించుకున్న వారికి ప్రయోగ బాధలు మరియు దుష్ట గ్రహ పీడ నిర్మూలన కలుగును అలాగే ఆలయంలో ఉన్న నాగ భైరవ స్వామికి అష్టమి సందర్భంగా విశేష పూజలు జరిగాయి ఉదయాన్నే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేశారు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఉభయదారులుగా బిల్లేరుకు చెందిన భార్గవిగా వ్యవహరించారు

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి



యూటీఎఫ్. చౌడేపల్లి జూలై 3 మనం న్యూస్: మండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందించారు మండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు పూర్తి నెల(జూన్) జీతం పెట్టాలన్నారు మూడు నెలలకు ఒకసారి కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు అదే విధంగా 2024 /25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ఐటీ షెడ్యూలను అందజేయాలన్నారు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఎల్పిసి ఎస్సార్లు అందజేయాలన్నారు డిఎస్సీ 2008 ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లకు సంబంధించి అదేవిధంగా ఎస్ఆర్లు అప్డేట్ చేయడం గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు వీటితోపాటు ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయుల సెలవు పై వెళ్ళినప్పుడు డిప్యూటేషన్ గురించి పరిష్కరించాలని యూత్ మండల అధ్యక్షుడు సహదేవ సంఘ నాయకులు ఎంఈఓ కేశవరెడ్డి తిరుమలమ్మలకు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## షిరిడి సాయిబాబాకు అభిషేక పూజలు



సోమల జులై03 మనం న్యూస్ :మండల కేంద్రం సోమల శిరిడి సాయి నగర్ లో వెలసిన శిరిడి సాయిబాబాకు గురువారం సందర్భంగా అభిషేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విరాట్టు ఉత్సవమూర్తికి ఉభయ దారుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం నిర్వహించి పూల మాలలతో సుందరంగా అలంకరించారు. అనంతరం మహా మంగళహారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ చే భక్తులకు తీర్థప్రసాదాలు స్వామివారి పవిత్ర దుని పంపిణీ చేశారు.

# కుప్పంలోని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనా

**వైద్యారోగ్య రంగంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ గేమ్ ఛేంజర్**

**గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో టాటా డిజినెర్వ్ సెంటర్**

**రోగుల వ్యక్తిగత వివరాలను డిజిటల్ గా నిర్వహించేలా డిజి నెర్వ్ కేంద్రం**

**కుప్పం ఏరియా ఆస్పత్రిలో రాష్ట్రంలో తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**





కుప్పం జూలై 3 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి కుప్పం ఏరియా ఆసుపత్రిలో రోగుల వైద్య రికార్డులను అస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలతో అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను డిజినెర్వ్ సెంటర్ తో అనుసంధానించారు. అనంతరం పీహెచ్సీలకు చెందిన హెల్త్ ఆఫీసర్లతో వర్చువల్ గా చంద్రబాబు సంభాషించారు. వైద్య సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేశారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ "రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తాం. ఆ తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాం. ఆయుష్మాన్ భారత్ తో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కూడా సమన్వయం చేస్తాం. వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు.. మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నాం. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుంది. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్య రంగంలో అత్యుత్తమ సాంకేతికతను కూడా సమన్వయం చేస్తాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తాం. డిజినెర్వ్ సెంటర్ తో ఏఎన్ఎంలు, అంగన్వాడీలతోనూ అనుసంధానం చేయాలి." అని సీఎం అన్నారు.

**టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండి**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. బడ్జెట్లో వైద్యారోగ్యానికి రూ.19 వేల కోట్ల వ్యయం అవుతోందని టెక్నాలజీ వినియోగం ద్వారా దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. "డేటా లేక్ ద్వారా, డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సిన చికిత్సకు అవసరమైన ఔషధాలను కూడా అందించొచ్చు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైమ్ మోనిటరింగ్ లాంటి అంశాలను పరిశీలించాలి. కాస్ట్ ఎఫెక్టివ్ వేరబుల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని కూడా నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టండి. మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా ప్రతీ మూడు నెలలకూ రక్త పరీక్షలు నిర్వహించాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**దశలవారీగా రాష్ట్రంలో డిజినెర్వ్ సెంటర్ సేవలు**

కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటైన రాష్ట్రంలోని తొలి డిజినెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలు అనుసంధానం అయ్యాయి. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాల నుంచి డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రజలు వినియోగించుకోనున్నారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి- 13 పీహెచ్సీలు, 92 విలేజ్ హెల్త్ సెంటర్లను అనుసంధానించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు అందించనుంది. సకాలంలో రోగ నిర్ధారణ, వైద్య నిపుణుల అప్పాయింట్మెంట్, వ్యక్తిగత కౌన్సిలింగ్ తదితర సేవల్ని డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుంది. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగనుంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు, తదుపరి అంశాలు కూడా ఫాలో అప్ ఉండేలా డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు సేవలు అందుతాయి. ప్రజారోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్క చోట చేర్చేలా డిజి నెర్వ్ సెంటర్ తొలివిడతగా కుప్పంలోనూ, రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను అందుబాటులోకి ప్రణాళిక రూపొందించారు.

# చిల్లిగవ్వ ఇవ్వని వ్యక్తులు పీ4పై విమర్శలా

**సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ4**

**బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు**

**మామిడి రైతుల సమస్యలు తీరుస్తాం.. రైతులకు మాపై నమ్మకం ఉంది**

**కుప్పంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

కుప్పం జూలై 03 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గం కడపల్లి లో మీడియా సమావేశం నిర్వహించారుచిల్లిగవ్వ ఇవ్వని వారు పీ-4 విధానాన్ని విమర్శిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పేదరికం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ముందుకెళుతుంటే.. దాన్ని అడ్డుకునేందుకు కొందరు రకరకాల విమర్శలు చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. కుప్పంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై స్పందించారు. మీడియా సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల్ని ఆదుకునేందుకు మార్గదర్శకుల్ని అన్వేషిస్తుంటే ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడం తప్ప చిల్లిగవ్వ ఖర్చు పెట్టని వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. సామాజిక బాధ్యత కింద సమాజానికి ఏదైనా చేస్తూనే ఉండాలి. గతంలో జన్మభూమి పిలుపునిచ్చాను, ఇప్పుడు పీ4 పేరిట కార్యక్రమం చేపట్టాం. గతంలో నేను చేసిన సాయంతో బాగా చదువుకుని అమెరికాకు వెళ్లి డబ్బులు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు మార్గదర్శకులుగా మారుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోని తిమ్మరాజుపల్లి గ్రామ పేదలను పీ4 ద్వారా ఆదుకుంటామని ఓ కుటుంబం ముందుకు వచ్చింది. ఈ స్ఫూర్తినే నేను కోరుకుంటున్నాను. ప్రజలు సహకరిస్తుంటే.. కొందరికి నచ్చడం లేదు. కానీ ప్రభుత్వం తనపని తాను చేసుకునిపోతూనే ఉంటుంది. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే మా లక్ష్యం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు**

"బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టంలేదు. కొందరు దీనిపై అనవసరపు రాద్దాంతం చేస్తున్నారు. తెలంగాణాలో చాలా ప్రాజెక్టులకు నేనే శంకుస్థాపనలు చేశా. గోదావరిలో నీళ్లు ఎగువన ఉన్న రాష్ట్రాలు, దిగువన ఉన్న రాష్ట్రాలూ వినియోగించుకోవచ్చు. రెండు వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి... ఆ నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం. గోదావరిపై తెలంగాణా కట్టిన ప్రాజెక్టులను నేను వ్యతిరేకించలేదు. రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు ఆరోగ్యమే. పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా అత్యాధునిక సౌకర్యాలనూ పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కుప్పంలో టాటా భాగస్వామ్యంతో డీజీ నెర్వ్ సెంటర్ ప్రారంభించాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాం. నా నియోజకవర్గం కుప్పంలో ఇంటింటికీ ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించా. తెలుగుదేశం పార్టీకి ఓ యంత్రాంగం ఉంది. మాది కేడర్ బేస్డ్ పార్టీ. నెల రోజులపాటు జరిగే కార్యక్రమంలో లీడర్లు.. కేడర్ అంతా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారు. అలాగే లోటుపాట్లు ఏమైనా ఉన్నా.. తెలుసుకుంటారు." అని సీఎం వెల్లడించారు.



**మామిడి రైతులను ఆదుకుంటాం**

"కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోంది. సమర్ధవంతంగా సమస్యల్ని పరిష్కరిస్తాం. తల్లికి వందనం పథకాన్ని ఏడుగురు పిల్లలు ఉన్నా ఇచ్చాం. ఒక్క కుటుంబానికి రూ.1.05 లక్షలు లబ్ది కలిగింది. పేదల సేవలో ద్వారా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఏడాదికి 34 వేల కోట్లు వ్యయం చేస్తున్నాం. ముందుగా చెప్పినట్టే ఏప్రిల్ నెల నుంచే పెంచిన పెన్షన్లు ఇచ్చాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని నానా యాగీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారు చేసేశారు. ప్రజలు చేస్తున్న 10 ఫిర్యాదుల్లో 8 భూ వివాదాలవే ఉంటున్నాయి. బ్లాక్ చెయిన్ ద్వారా ఈ సమస్యను సరిచేస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ల్యాండ్ రికార్డులు నిర్వహించిన రాష్ట్రం. మంచి రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటోంది. గతంలో ఎప్పుడైనా మామిడికి అదనంగా రూ.4 ఇచ్చి కొనుగోలు చేశారా..? ఈసారి దిగుబడి బాగా వచ్చింది, అంతర్జాతీయ మార్కెట్లో సమస్య ఏర్పడింది. పండించిన పంటకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సి ఉంది. మామిడి రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. పల్ప్ కంపెనీలు సిండికేట్ అయ్యాయనీ అంటున్నారు. దీన్ని సెట్ చేస్తాం. శవరాజకీయాలు చేసిన వారు ఇప్పుడు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను మేం పరిష్కరిస్తాం.. మాపై రైతులకు నమ్మకం ఉంది. గతంలో డ్రిప్ ఇరిగేషనుకు నిధులు ఇచ్చారా..? ఏనాడైనా హార్టీకల్చర్ సాగును పట్టించుకున్నారా..? ఇప్పుడేదేదో మాట్లాడితే రైతులు నమ్మరు. అన్నదాత సుఖీభవకు మేం రూ.20 వేలు ప్రకటించాం. గత ప్రభుత్వం 7 వేలే ఇచ్చింది." ఇని చంద్రబాబు చెప్పారు.

**ఫేక్ ప్రచారం.. ఫేక్ రాజకీయం..**

"ఫేక్ ప్రచారాలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు. కరుడుగట్టిన నేరస్తులు ఆర్థిక ఉగ్రవాదుల్లా అవినీతి చేశారు. వాళ్ల కార్యకర్త వాళ్ల కారు కిందపడితే మానవత్వంతో ఆస్పత్రికి తీసుకెళ్లాలి. సామాజిక స్పృహతో వ్యవహరించి ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి. కనీసం నిలబడకుండా, అతని మనుషులు ప్రమాదానికి గురైన వ్యక్తిని కుక్కపిల్లలా పక్కన పడేసి పోయారు. మృతుడి భార్యను పిలిపించి బెదిరించి రాజకీయ ప్రకటనలు చేయిస్తున్నారు. రాజకీయ ముసుగు వేసుకున్న రౌడీల్లా అరాచకాలు చేస్తున్నారు. ఇలా అరాచకాలు, అక్రమాలు చేస్తూ రాష్ట్రానికి పెనుసవాలుగా మారుతున్నారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. వారిని దూరంగా పెట్టాలి." అని ముఖ్యమంత్రి సూచించారు.మామిడి రైతులకు మేం చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా..?

సిండికేట్ సమస్య కూడా ఉంది.. దానిని సెట్ చేస్తాం.

మధ్యాహ్నం మామిడి రైతుల సమస్యపై సమీక్ష పెట్టాను.

రైతుల ఇబ్బందులను మేం పరిష్కరిస్తాం.. రైతులకూ మాపై నమ్మకం ఉంది.మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా

**మైక్రో సబ్సిడీలిచ్చారా..?**

**హంద్రీనీవా పనులను మేమే చేపడుతున్నాం.**

ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నాం.ఏమీ చేయలేనివాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారు- ఏనాడైనా రైతులకు డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చారా?రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చా మైక్రో ఇరిగేషన్ కు 90 శాతం సబ్సీడీ ఇస్తున్నాం పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాంరైతులకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాంఅయితే ఒక్కోసారి వాణిజ్య పంటల్లో తక్కువ రేట్లు కూడా వస్తాయిఅనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం తల్లికి వందనం ఒకప్పుడు ఇచ్చింది ఒక్క బిడ్డకే ఇచ్చారుఎంతమంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాంఅర్హులు ఎంతమంది ఉన్నా పింఛన్లు అందిస్తున్నాం నేను ఎక్కడికెళ్లినా భూముల విషయంలోనే ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయ-లింక్ డాక్యుమెంట్లు లేకుండా చేయడం వల్ల జవాబుదారీతనం లేకుండా పోయిందినేనెప్పుడు తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదుకారు కిందపడిన వ్యక్తిని ఆస్పత్రికి కూడా తరలించే ఓపిక లేదా- కనీస భాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేసి వెళ్తారా?- కంప చెట్లలో పడేసి వెళ్లారంటే మానవత్వం ఉందా అని ప్రశ్నిస్తున్నసింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేయాలని చూస్తారాతప్పుడు ప్రచారాలు తాత్కాలికం అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు

శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారు.

# బుద్ధుని కొండలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు**



మదనపల్లె, జూలై 3,మనం న్యూస్: మదనపల్లి మండలం అంకిశెట్టిపల్లి పంచాయతీలోని బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహాలపై పలుమార్లుగా దాడులకు పాల్పడుతున్న ముస్కరులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు గారు డిమాండ్ చేశారు. గత రెండు మూడు రోజుల క్రితం బుద్ధుని కొండలో బుద్ధుని విగ్రహం తల నరికి చేతిలో పెట్టి విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నం చేసిన ముష్కరులను పోలీసులు గుర్తించాలని... గతంలో ఎలాంటి పటిష్టమైన చర్యలు పోలీసు వారు చేపట్టకపోవడం వల్ల మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్నాయని మీరు వాపోయారు. నేడు బుద్ధుని కొండను బహుజనసేన బృందం సందర్శించి జరిగిన సంఘటనను పరిశీలన చేసి విచారం వ్యక్తం చేశారు. మదనపల్లి శాంతి భద్రతలకు నిలయంగా, మతసామరస్యానికి ఆదర్శంగా... హిందువులకు బసినికొండ, మహమ్మదీయులకు వన్నూరు సాబ్ గుట్ట, బుద్ధిష్టులకు అంబేద్కరిస్టులకు బుద్ధుని కొండ ఇలా సామరస్యానికి ప్రత్యేకంగా ఉన్నాయని వీరు కొనియాడారు. గతంలో బుద్ధుని కొండపై జరిగిన దాడుల పట్ల.. పోలీసుల చర్యలు పటిష్టంగా లేకపోవడం వల్ల.. దుండగులను గుర్తించకపోవడం వల్ల, ఇలాంటి చర్యలు పునరావృతం అవుతున్నాయని ఇప్పటికైనా పోలీస్ డిపార్ట్మెంట్ తక్షణమే స్పందించి పటిష్టమైన చర్యలు భద్రతా ఏర్పాట్లు చేయాలని వీరు సూచించారు. ఈ విషయం దేశవ్యాప్తంగా నే కాకుండా ప్రపంచంలో ఉన్న బుద్ధిష్టు అందరికీ సమాచారం వెళుతుందని.. రాష్ట్రవ్యాప్తంగా బుద్ధిష్టు సంఘాలన్నీ కూడా సందర్శించే పరిస్థితి ఉందని ఇది రాష్ట్ర సమస్య గా మారబోతుందని వీరు హెచ్చరించారు. ఈ బుద్ధినికొండ స%శీ%దర్శన కార్యక్రమంలో.. బహుజన సేన నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, రాఘవేంద్ర యాదవ్, కుమ్మ హరిబాబు, బీసీ నాయకులు జయశంకర్, బురుజు శివశంకర్, మైనార్టీ నాయకులు నూర్ ఆలాం, క్రిస్టియన్ నాయకుడు మిథున్ కుమార్, భాను ప్రకాష్, సొట్ట రెడ్ శేఖర్, మావిళ్ళ వెంకటేష్ పలక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించొద్దు


కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో అలసత్వం వహించకుండా త్వరితగతిన ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో భాగంగా గురువారం ఉదయం రెండవ వార్డులోని రాజీవ్ గాంధీ కాలని, గొల్లవాని గుంట, లీలామహల్ సమీపంలోని మధురానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సి.సి.రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, తవ్వి అలాగే వదిలేసిన రోడ్లు పూడ్చాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు సరైన సమయంలో సరఫరా చేయడం వంటివి అక్కడికక్కడే పరిష్కరించాలని అన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, తిరిగి పిర్యాదులు రాకుండా మరమ్మత్తులు చేయాలని అన్నారు. అలాగే ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్య పనులను మెరుగ్గా చేపట్టాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి బాలాజి , డి.ఈ.లు రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# పింక్ బస్ క్యాంపులు జరిగే ప్రాంతాలు జులై 4న పాలంకోట, సోమసానిగుంట





స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో వైద్యాధికారి డాక్టర్ జినీత, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హరిత, డాక్టర్ చైతన్య భాను, ఎంపిపి టి.తనూజ, కార్యదర్శి బాలకృష్ణ, స్థానిక నాయకులు టి.రామచంద్రయ్య, కె.వీరాస్వామి, ఎస్.మురళి, సూపర్వైజర్ సుశీలమ్మ, సిహెచ్ వోలు కె.మమత, వి.భాగ్యలక్ష్మి, ఏఎన్ఎంలు కె.ఇంద్రాణి, ఆర్.సామ్రాజ్యం, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. దయచేసి పత్రికలవారు ప్రచురించ ప్రార్థన.

రోగ నిరోధకానికి కాచి చల్లార్చిన నీరే ఔషధం= డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్. రాయలపురంలో ప్రత్యేక వైద్య శిబిరం. చంద్రగిరి నిరోధకానికి కాచి చల్లార్చిన నీరు ఔషధం లాగా పనిచేస్తుందని, అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్ కోరారు. గురువారం మండలంలోని రాయలపురం పంచాయతీలు విష జ్వరాల అదుపు కోసం చంద్రగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కుసుమ,డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వైద్యాధికారులు గ్రామాలలో పర్యటించి అంటు వ్యాధులు నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండు రోజులకు ముందు చంద్రగిరి పట్టణం సమీపంలోని రాయలపురంలో విష జ్వరం తో జాస్మిన్ మృతికి స్పందిస్తూ ఇందిరమ్మ కాలనీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఇంటింట ఫీవర్ సర్వే చేశారు.సర్వే లో ఎలాంటి ఫీవర్ కేసులు కనబడలేదు.ఇంటింటి సర్వే లో భాగంగా యాంటి లార్వా ఆపరేషన్ చేయడమైనది.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం" ఫ్రై డే డ్రై డే "గా పాటించాలని చెప్పారు. వ్యాధికారకాలైన దోమల నుంచి రక్షణ పొందటానికి దోమతెరలు వాడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని,వేడి ఆహారం తీసుకోవాలని ప్రజలకు ఆరోగ్య విద్య బోధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సెల్వియా,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూపకుమార్, శివయ్య, ఎం పి హెచ్ ఈ ఓ ఈశ్వరయ్య, రామాంజనేయ రెడ్డి, యస్. వెంకటమ్మ ,వాసుదేవ, శ్యామల, గంగయ్య (హెచ్ఏ మగ),ఎం ఎల్ హెచ్ పి ఎస్,ఏ ఎన్ ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

# తెలుగు కళా సమితి-కువైట్‌కు నూతన కార్యవర్గం ఎన్నిక




తిరుపతి రూరల్: తెలుగు భాష, సాంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉన్న తెలుగు కళా సమితి %-% కువైట్ తన 2025%-%2026 సంవత్సరానికి కొత్త కార్యనిర్వాహక కమిటీని ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తూ, భారత రాయబార కార్యాలయంలో నమోదైన ఈ సంస్థ 1988 నుంచి సాంస్కృతిక వేదికగా సేవలందిస్తోంది.

నూతనంగా ఎన్నుకోబడిన కోర్ కమిటీ సభ్యులు: హేమ్ చంద్ బసవ - అధ్యక్షుడు బి సి శేఖర్ రాజు - ఉపాధ్యక్షుడు కడలి ఎన్.వి.కె. ప్రసాద్ (నాని) - ప్రధాన కార్యదర్శి ఆచంట ఎస్.బి. కృష్ణ ప్రియ - సహాయ కార్యదర్శి సరికా సత్య శ్రీధర్ - కోశాధికారిఅలాగే వివిధ ప్రాంతాలను ప్రతినిధ్యం వహిస్తూ ఏరియా ఎగ్జిక్యూటివ్‌లుగా ఎన్నికైనవారు: నాయుడు విజయ లక్ష్మి (అబుహలీఫా) నానబాల ప్రణీత్ (అబుహాలిఫా) గుంటూరి సునీల్ కుమార్ (సల్మియా) గట్ల ప్రియదర్శన్ రెడ్డి (మంగాఫ్/ఫహాహీల్/అహ్మది) తడికమల్ల సాయి అనూహ్య (ఫర్వానియా/రిగ్గే/నగరం) బత్తుల వినోద్ కుమార్ (అబ్బాసియా) నాగిరెడ్డి నాగమునిరెడ్డి (హవల్లీ) ఈ సందర్భంగా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన హేమ్ చంద్ బసవ మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా సమితి అభివృద్ధికి కృషిచేసిన పూర్వ కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. "తెలుగు భాష, సాంప్రదాయాల రక్షణకు అంకితంగా పనిచేయడంతో పాటు, యువత భాగస్వామ్యాన్ని పెంపొందించడమే మా కమిటీ ప్రధాన ధ్యేయం" అని అన్నారు. హేమ్ చంద్ బసవ స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం కాగా, ప్రస్తుతం తిరుపతిలో స్థిరపడి ఉన్నారు. గత 20 ఏళ్లుగా కువైట్‌లో ఉద్యోగవిషయాల్లో పనిచేస్తున్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వము మరియు ALIMCO ద్వారా

# వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, తదితర ఉపకరణాల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు రాందాస్ అథవాలే, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ డా. దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, తదితరులు**





(చిత్తూరు, జూలై 03 మనం న్యూస్) :- గురువారం చిత్తూరు పివికేఎన్ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వము మరియు %ూూ×వీజూ% ద్వారా వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, తదితర ఉపకరణాలను పంపిణీ చేసి కార్యక్రమానికి కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు రాందాస్ అథవాలే విచ్చేయగా, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు ఎంపీ డా. దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, వీఆర్వో కె.మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత మంత్రిత్వ శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు కృషి కారణంగా కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారం చేపట్టిందని తెలిపారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" మరియు "సబ్కా ప్రయాస్' మంత్రాన్ని దీని కోసం గ్రహించి, భారతదేశం ఏ 75 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'ను దృష్టిలో ఉంచుకుని, మా మంత్రిత్వ శాఖలోని వికలాంగుల సాధికారత విభాగం వికలాంగుల సామాజిక, సాంస్కృతిక, విద్యా మరియు ఆర్థిక సాధికారత కోసం మరియు వారి సమగ్ర అభివృద్ధిని నిర్ధారించే విధంగా వారికి సమ్మిళితమైన మరియు అందుబాటులో ఉండే వాతావరణాన్ని సృష్టించడానికి వివిధ కేంద్రీకృత పథకాలను అమలు చేస్తోంది. వికలాంగుల హక్కుల చట్టం, 2016 27.12.2016 నుండి అమలు చేయబడింది. దీని కింద వైకల్య వర్గాలను 7 నుండి 21కి పెంచారు. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లను 3 శాతం నుండి 4 శాతానికి పెంచారు. ప్రభుత్వ సహాయంతో పనిచేసే ఉన్నత విద్యా సంస్థలలో రిజర్వేషన్లను 3 శాతం నుండి 5 శాతానికి పెంచారు. వికలాంగులకు అందుబాటులో ఉండే వాతావరణాన్ని కల్పించడానికి, మా ప్రభుత్వం సుగమ్య భారత్ అభియాన్ ను ప్రారంభించిందని, దీని కింద, దేశవ్యాప్తంగా 1314 ప్రభుత్వ భవనాలను అందుబాటులోకి తీసుకురావడానికి ఇప్పటివరకు రూ.563.85 కోట్లు విడుదల చేయబడ్డాయన్నారు. మొత్తం 35 అంతర్జాతీయ మరియు 55 దేశీయ విమానాశ్రయాలను అందుబాటులోకి తెచ్చారు. 709 రైల్వే స్టేషన్లు, 8695 బస్సులు మరియు 637 వెబ్సైట్లను అందుబాటులోకి తెచ్చారన్నారు. 19 ప్రైవేట్ న్యూస్ ఛానెల్లు పాక్షికంగా అందుబాటులో ఉన్న వార్తా బులెటిన్లను ప్రసారం చేస్తున్నాయి. 8.34 లక్షల పాఠశాలల్లో ర్యాంప్లు, హ్యాండ్రైల్లు మరియు అందుబాటులో ఉండే టాయిలెట్లు ఏర్పాటు చేయబడ్డాయని, 42,348 బస్సులను పాక్షికంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగింది మరియు 8695 బస్సులను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని యాక్సెసిబుల్ ఇండియా ప్రచారం కింద 38 భవనాలకు రూ.29 కోట్ల 60 లక్షలు విడుదల చేయబడ్డాయన్నారు. విద్యా సాధికారత దిశగా, మా ప్రభుత్వం స్కాలర్షిప్ పథకం కింద 2.81 లక్షల మంది వికలాంగ విద్యార్థులకు రూ.921.50 కోట్ల విలువైన స్కాలర్షిప్లను అందించిందని, స్కాలర్షిప్ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు పంపుతారన్నారు. ఆంధ్రప్రదేశ్లోని 7093 మంది వికలాంగులకు రూ.45.25 కోట్ల విలువైన స్కాలర్షిప్లను అందించారన్నారు. %ణఱూ% పథకం కింద 3.84 లక్షల మంది లబ్దిదారులు రూ.951.77 కోట్లకు పైగా ప్రయోజనం పొందారని, ఆంధ్రప్రదేశ్లో, రూ. 193.92 కోట్ల ద్వారా 60488 మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరిందన్నారు. %ణఱ=జ% పథకం కింద, 443 జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలకు రూ.56.59 కోట్లు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్లోని 28 %ణఱ=జ%లకు రూ.5.02 కోట్లు విడుదల చేశారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళిక 2015 మార్చి 21 నుండి ప్రారంభించబడింది. ఇప్పటివరకు, 1.42 లక్షల మంది దివ్యాంగ విద్యార్థుల శిక్షణ కోసం రూ. 157.52 కోట్లు ఉపయోగించబడ్డాయన్నారు. ఆంధ్రప్రదేశ్, 1432 మంది దివ్యాంగులకు రూ. 1 కోటి 49 లక్షలతో శిక్షణ ఇచ్చారు. -దేశంలోని అన్ని దివ్యాంగజనుల కేంద్రీకృత డేటా బేస్ను రూపొందించడానికి %ఖఱ×ఱ% (ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు)ప్రాజెక్ట్ అమలు చేయబడిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోని 777 జిల్లాల్లో %ఖఱ×ఱ% ప్రాజెక్ట్ అమలు చేయబడిందన్నారు. ఇప్పటివరకు 1 కోటి 22 లక్షలకు పైగా %ఖఱ×ఱ% కార్డులు జారీ చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్లో 9.59 లక్షల యుడిఐడి కార్డులు తయారు చేయబడ్డాయన్నారు. దేశంలో భారతీయ సంకేత భాషలో పరిశోధన మరియు శిక్షణ కోసం ఢిల్లీలో ఒక ప్రత్యేక సంస్థ స్థాపించబడింది. %×ూూ% నిఘంటువు మొత్తం 10000 పదాలతో అభివృద్ధి చేయబడింది. ప్రస్తుతం దీనికి 2500 పదాలు జోడించబడ్డాయి. మరియు ఈ నిఘంటువును 10 భాషలలో కూడా అభివృద్ధి చేస్తున్నారు. ???? %ష్ట్రజూం://ూఱజఙఅస్త్రయిఱఅ.ూవజూష.ఇస్త్రశీఙ.ఱఅ/ఱంఱశీఎ%/ 3 , మొబైల్లో ఉంచుకోవడానికి %×ూూ% నిఘంటువు కోసం సైన్ లెర్న్ అనే యాప్ కూడా తయారు చేయబడింది. దీని కారణంగా బధిరులు ప్రయోజనం పొందుతున్నారు.

## అభివృద్ధి సంక్షేమం చంద్రన్నకే సాధ్యం



చౌడేపల్లి జూలై 3 మనం న్యూస్: రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎం లక్ష్మణ రాజు (పతి రాజు) యువనేత ఎం ప్రదీప్ రాజులు అన్నారు గురువారం మండలంలోని శెట్టిపేట పంచాయతీ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు ప్రభుత్వం చేసిన పనులు చేపట్టబోయే కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలిపారు అదే విధంగా ఎలగంగనపల్లి వద్దగల యానాదుల ఇళ్లను పరిశీలించి నిర్మాణాలను త్వరితన చేపట్టాలని అధికారులకు సూచించారు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల వ్యక్తి అని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్తారని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు పగడాల హరి రాయల్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ రాయల్ విద్యాసాగర్ నాయుడు గణేష్ వినోద్ కుమార్ రెడ్డి మంజునాథ్ రెడ్డి నారాయణరాజు నాగరాజు రెడ్డి కాటిపేరు కుమార్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చిన్నగొట్టిగల్లు శ్రీజ పాల కేంద్రంలో ఘనంగా 11వ వార్షికోత్సవ వేడుకలు



చిన్నగొట్టిగల్లు జూలై 3మనం న్యూస్ :చిన్నగొట్టిగల్లులో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జూమ్ కాల్ ద్వారా సంస్థ సీఈఓ శ తిమ్మప్ప , హెడ్ ప్రొక్యూర్మెంట్ రాజేంద్ర బాబు ఈ వేడుకలోముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వారు శ్రీజ సంస్థ యొక్క 11 సంవత్సరాల ప్రాసస్తన్యాన్ని దాని విజయాలను, మహిళా సభ్యుల పాత్రను వివరించారు. శ్రీజ సంస్థ తరఫున మహిళా సభ్యులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను మరియు మిల్టన్ వాటర్ బాటిల్స్‌ను బహుమతి గా అందజేశారు .మహిళా సభ్యులు తమ ఆనందాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం, భాకారపేట బీఎంసీయూ పరిధిలోని సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణలో శ్రీజ సిబ్బంది భాకారపేట ఏరియా మేనేజర్ భాస్కర్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, పిఐబి ఎగ్జిక్యూటివ్ కేశవ్ సూపెర్వైజర్లు నాగేశ్వర్, చిరంజీవి, దిలీప్, హరీష్, మహేష్, ప్రసాద్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## హత్య కేసులో ప్రేయసి ప్రియుడికి జీవిత ఖైదు

మదనపల్లె, జూలై 3,మనం న్యూస్: డాన్స్ ప్రోగ్రామ్ కు అడ్డుగా ఉన్న బిడ్డను తన ప్రియుడితో కలసి చంపిన తల్లి, ఆమె ప్రియుడికి మదనపల్లి ఏడిజె కోర్టు జడ్జి జీవిత ఖైదు విధిస్తూ గురువారం మధ్యాహ్నం 3.30 సంచలన తీర్పు చెప్పారు. ఏపీపి జయనారాయణ రెడ్డి కథనం మేరకు.. చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, సుగాలిమిట్ట పెద్దతండాలో డాన్స్ ప్రోగ్రాంకి 2017లో వెళ్లిన ఐరాల మండలం, మొరవపల్లికి చెందిన బోయకొండ భార్య శాంత (30) రామసముద్రం మండలం, గాజులనగరంకు చెందిన ఆమె ప్రియుడు సుండుపల్లి శ్రీనివాసులు (34) డాన్స్ ప్రోగ్రామ్ కు అడ్డుగా ఉన్న శాంతా కూతురు శివాని (02) ని శాంత, శ్రీనివాసులు సుగాలి మిట్ట వద్ద గొంతునులిమి హత్య చేశారు. శవాన్ని ఆటోలో తీసుకొచ్చి మదనపల్లె మండలం, చెంబాకూరు రోడ్డు సందిరెడ్డిపల్లి కాలువలో పడేసారు. ఈ కేసులో అప్పటి పుంగనూరు పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. కేసు పూర్వాపరాలను విచారించిన పిదప మదనపల్లి ఏడిజే కోర్టులో నిందితులపై నేరం రుజువు కావడంతో ఏడిజే జడ్జి జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పు చెప్పారు. అలాగే ఐదు వేలు అపరాధం విధించారు.

## రాయచోటిలోని ఉగ్రవాదుల స్థావరాలపై పోలీసుల దర్యాప్తు ముమ్మరం..??




రాయచోటి, జూలై 3,మనం న్యూస్: రాయచోటిలో 30 ఏళ్లుగా స్థావరాలు ఏర్పరచుకున్న ఉగ్రవాదులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. తమిళనాడులో జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసులో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహమ్మద్ మన్సూరు అలీని 3 రోజుల కిందట ఐబీ అధికారులు అరెస్ట్ చేసి చెన్నైకి తీసుకెళ్లారు. ఐబీ అధికారులు అరెస్ట్ చేసిన తర్వాత రాయచోటి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అనేక పేలుడు పదార్థాలు, బకెట్ బాంబులు, సూట్‌కేస్ బాంబులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇక్కడ స్థావరాలు ఏర్పరచుకున్న ఉగ్రవాదులపై రాయచోటి పోలీసులు వేర్వేరుగా రెండు కేసులు నమోదు చేశారు. అబూబకర్ సిద్ధిఖీ అలియాస్ అమానుల్లా, ఆయన భార్య షేక్ సైరాబానుపై ఉపా యాక్ట్, పేలుడు పదార్థాల చట్టం, ఆర్మ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. మరో కేసులో ఉగ్రవాది షేక్ మన్సూర్ అలీ, ఆయన భార్య షమీం పైన ఇవే సెక్షన్లు వర్తింపజేస్తూ కేసులు నమోదు చేశారు. ఇవాళ షేక్ సైరా భాను, షేక్ షమీంను అరెస్ట్ చేసి రాయచోటి కోర్టులో హాజరుపరిచారు.

## బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి జూలై 3, మనం న్యూస్, పట్టణంలోని తెలుగు గంగ కాలనీ నందు గల బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురికావడంతో స్థానిక ఏరియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వారిని తరలించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి వద్దకు చేరుకుని వారిని పరామర్శించి ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకొన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కలప దామోదర్ రెడ్డి. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి పేద విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు, చరణ్, సారధి తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్. వి. అంజయ్య



చిత్తూరు జిల్లా/ కాణిపాకం మనం న్యూస్ జులై 3: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. అంజరయ్య , కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను దేవస్థానం డీ.ఈ.వో సాగర్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఐరాల డి.టి మహేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ద్రౌపతి వస్త్రాభరణం



శ్రీకాళహస్తి జూలై 3 మనం న్యూస్: శ్రీకాళహస్తి ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి వార్షిక ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు ద్రౌపతి దేవి వస్త్రాభవన ఘటం నిర్వహించారు మయసభ లో దుర్యోధనుడు నీటి కోలానులో కాలు జాతి పడటంతో ఆ దృశ్యాన్ని చూసి ద్రౌపతి నువ్వుందనే ఉద్దేశంతో జూదంలో యావత్ సామ్రాజ్యాన్ని కోల్పోయిన పాండవులు ద్రౌపతి దేవి పై పందెం కాసి ఓడిపోవడంతో నిండు కొలువులు ద్రౌపతి దేవిని రారాజు దుర్యోధనుడు ఆదేశాల మేరకు దుశ్శాసనుడు ఆమె వస్త్రాభరణం చేస్తారు అందుకు శ్రీకృష్ణుడు తన సోదరి అయిన ద్రౌపతి దేవికి చీరలు అందించడంతో అ ఘటం ముగుస్తుంది గురువారం శ్రీ ద్రౌపతి ధర్మరాజుల ఆలయంలో ద్రౌపతి ఉత్సవమూర్తిని పూలతో అతి సుందరంగా అలంకరించి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా తీసుకొని ధర్మరాజు ఆలయానికి ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పేదల కడుపు నింపడానికే అన్నా క్యాంటీన్లు

**టిడిపి అధికార ప్రతినిధి ఎన్ చిన్నబాబు.**

**కమ్మ పల్లిలో సుపరిపాలనపై టిడిపి ఇంటింటి ప్రచారం**



రామచంద్రాపురం రాష్ట్రంలోని పేదలు, కార్మికుల కడుపు నింపడానికి ప్రభుత్వం 203 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి ఎన్. చిన్నబాబు అన్నారు. గురువారం మండలంలోని కమ్మపల్లి పంచాయతీ నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో అవినీతి, ఇసుక, మట్టి, లిక్కర్ స్కాములకు పాల్పడి ప్రజాధనాన్ని దోచుకున్నదే తప్ప..... అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి గ్రామాలను అభివృద్ధికి అమలు దూరంలో ఉంచిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను రూ. 1000 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం హయాంలోని పల్లె పండుగ.... సందర్భంగా గ్రామాలలో సిసి రోడ్లు, మురికినీటి కాలువలు, ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడంతో భావన నిర్మాణరంగం అభివృద్ధి చెంది, కూలీలకు, మేస్త్రీలకు కాంట్రాక్టర్లకు పనులు కల్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి నరసింహారెడ్డి, కోరా హరిప్రసాద్, రావిళ్ళ గిరిబాబు సురేష్ నాయుడు సివి ప్రసాద్ మధుసూదన్ రెడ్డి, నీలకంఠ చౌదరి, మురళి నాయుడు, రామిరెడ్డి, సురేంద్ర నాయుడు ధనంజయ రెడ్డి, సి రవి, బాల ప్రసాద్, మధు నాయుడు, బాలకృష్ణ మణి నాయుడు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొంగర కుంటలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం



వెదురుకుప్పం. మనం న్యూస్ జూలై 3: జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారం వెదురుకుప్పం మండలంలో ఐవిఆర్ఎస్ గ్రామ పంచాయితీగా ఎంపిక అయిన కొమరగుంట పంచాయితీలో జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంను, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురుషోత్తం, తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం, మట్లాడుతూ ఇంటింటికీ చెత్త సేకరణకి సంబంధించిన ఐవిఆర్ఎస్ కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించవలసిందిగా మరియు పారిశుధ్యం, ఇంటింటికీ చెత్త సేకరణ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల దగ్గర పారిశుధ్య నిర్వహణ, ఎస్ డబ్ల్యు పిసి షెడ్ లో వర్మి కంపోస్ట్ తయారీ, గ్రామ పంచాయతీ పరిధిలో చాలా రోజులుగా పట్టించుకోకుండా వదిలేసిన పాత వ్యర్థాలను తొలగించడం వంటి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించవలసిందిగా పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో సర్పంచ్ ద్రాక్షాయణి, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంధి, హరిత రాయబారులు పాల్గొనడం జరిగింది.

## సింగిల్ విండో నూతన చైర్మన్ కు నల్లారి చంద్ర కుమార్ రెడ్డి కి సన్మానం.



కలికిరి జూలై 3 మనం న్యూస్ :కలికిరి మండల సింగిల్ విండో నూతన చైర్మన్ గా నియమితులైన నల్లారి చంద్ర కుమార్ రెడ్డి కి టీడీపీ నేతలు కొమ్మేపల్లి లక్ష్మన్న, మురళీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కలికిరి రెడ్డివారిపల్లి లోని నల్లారి చంద్ర కుమార్ రెడ్డి నివాసంలో గురువారం ఆయనకు పుష్పగుచ్చాలు అందించి, పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన గతంలో ఎంపీపీ గా చేసిన సేవలను కొనియాడారు. రైతు పక్షపాతి ఐన ఆయన చైర్మన్ గా ఎంపికవడం రైతులకు న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టండి

**నారాయణరెడ్డి పల్లి గ్రామపంచాయతీ ఆకస్మికంగా తనిఖీ**

**ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఇంటింటి చెత్త సేకరణ**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



సంబేపల్లి జూలై 03 మనం న్యూస్: జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉదయం 6 గంటలకే ఇంటింటి చెత్త సేకరణ పనులు చేపట్టి పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు గురువారం సంబెపల్లి మండలంలోని నారాయణరెడ్డి పల్లి గ్రామంలో చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాన్ని (ఎస్డబ్ల్యూపిసి) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండే ఇంటింటి నుండి తడి చెత్త పొడి చెత్తను విడివిడిగా సేకరించి చెత్త నుండి సంపద సృష్టి తయారు కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు పారిశుద్ధ్య తనిఖీల్లో భాగంగా నారాయణరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలో ఎన్ని గృహాలు ఉన్నాయి ఎంతమంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు రోజూ ఎంత చెత్త వస్తుంది సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేస్తున్నారు తడి చెత్త పొడి చెత్త విడివిడిగా వేరు చేస్తున్నారా లేదా నేడు ఎంత మంది నుంచి చెత్త సేకరించారు గృహాల నుండి చెత్తను ఏ సమయం నుండి ఏ సమయం లోపల సేకరిస్తున్నారు ట్రై సైకిల్ ఎన్ని ఉన్నాయని శానిటేషన్ వర్కర్లకు జీతభత్యాలు ఎప్పటివరకు ఇచ్చారు 15 వ ఆర్థిక సంఘం నిధులు ఎంత ఉన్నాయి సంబంధిత వివరాలను పంచాయతీ సెక్రటరీ రవీంద్రను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు గ్రామ పంచాయతీ పరిధిలో 13 పల్లెలు వున్నాయని ప్రతిపల్లెలో వారానికి రెండు రోజులు చెత్త సేకరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ నివేదించారు పంచాయతీలో ఉన్న నలుగురు పారిశుధ్య సిబ్బందిచే ప్రతి 250 ఇండ్లకు ఒక శానిటేషన్ వర్కర్ చొప్పున ప్రతిరోజు ఆరు గంటల నుండి 10 గంటల వరకు చెత్త సేకరించడం జరుగుతుందని కలెక్టర్ కు వివరించారు శానిటేషన్ వర్కర్లకు ఏప్రిల్ మాసం వరకు జీతాలు ఇవ్వడం జరిగిందని 15 ఫైనాన్స్ నిధులు పంచాయతీలో లేవని పంచాయతీ సెక్రెటరీ రవీంద్రా జిల్లా కలెక్టర్ కు నివేదించారు అనంతరం నారాయణ రెడ్డి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పొన్నేరు వాళ్ళ పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ గ్రామంలో చెత్త సేకరించుటకు రోజు వస్తున్నారా లేక వారానికి ఒకసారి వస్తున్నారా అని కలెక్టర్ ప్రశ్నించగా వారానికి రెండు సార్లు వస్తారని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కి తెలిపారు గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి పన్ను లు కడుతున్నారా నీటి వసతి రోడ్లు వీధి దీపాలు తదితర సమస్యల గురించి కలెక్టర్ ఆరా తీశారు గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామంలో చెల్లించే పన్నుల ద్వారా వచ్చే నిధుల నుండి పంచాయతీ పరిధిలోని రోడ్లు వీధి దీపాలు కాలువలు తదితర అభివృద్ధి పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని విద్యుత్ ను ఆదా చేసి తద్వారా ఆదాయాన్ని పొందాలని కలెక్టర్ తెలిపారు అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ నందు పురోగతి సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర డిపిఓ రాధమ్మ సెక్రటరీ రవీంద్ర మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9. తేదీన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్

**రెడ్డి బంగారుపాలెం రాక సందర్భంగా.**

**మామిడి రైతులకు సమస్యలను తెలుసుకునేందుకే**

**హెలికాప్టర్ స్థలంపరిశీలించిన మాజీ మంత్రి పుంగునూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ నాయకులు పరిశీలించిన**



బంగారుపాలెం జూలై 3 మనం న్యూస్. వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఈనెల 9. న తేదీన చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల మామిడి రైతుల సమస్యలను తెలుసుకుని రైతులు ఇబ్బందులను తెలుసుకొని. మామిడి రైతులకు గిట్టుబాటు రాక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా బంగారుపాళ్యానికి రాక సందర్భంగా వైయస్సార్ పార్టీ మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి. మాజీ ఎంపీ రెడ్డప్ప రెడ్డి. జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు భూమన్న కరుణాకర్ రెడ్డి. మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి. మాజీ మంత్రి ఆర్కే రోజా. వైయస్సార్ ప్రోగ్రాం ఎమ్మెల్సీ తలసీల రఘు రామ్. సునీల్ కుమార్. మాజీ జెడ్పీ చైర్మన్. ఎం బి కుమార్ రాజా. మాజీ ఎమ్మెల్యే లలితా థామస్. చిత్తూరు వైయస్సార్ పార్టీ యువ నాయకుడు విజయానంద రెడ్డి. మండల కన్వీనర్ లు. రామచంద్రారెడ్డి. ధనుంజయ రెడ్డి. తవణంపల్లి మండలం వైయస్సార్ పార్టీ కన్వీనర్ హరి రెడ్డి. శ్రీకాంత్ రెడ్డి.మండల వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి. మాజీ సింగల్ విండో అధ్యక్షులు దత్తాత్రేయ రెడ్డి. మిధున యువసేన అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. మండల యూత్ అధ్యక్షులు గజేంద్ర. పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు బంగారుపాళ్యం మండలంలోని వైయస్ జగన్ రాక సందర్భంగా హెలిక్యులేటర్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

**కూటమి ప్రభుత్వ అందించిన**

# సుపరిపాలనను, ఇంటింటికి వెళ్లి వివరించినఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి జూలై 3, మనం న్యూస్, పట్టణంలోని 32వ వార్డులో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన సుపరిపాలనను ఇంటింటికి వెళ్లి వివరించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి.. అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 32వ వార్డులో ఇంటింటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీలు అమలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే అమలు చేసి ప్రజల్లో విశ్వాసం పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం నిధులతో లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటి వద్దకి వెళ్లి మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, 32వార్డ్ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాస్ రెడ్డి, టిడిపి నాయకులు నాగరాజు, ప్రతాప్, భాస్కర్ గౌడ్, ఆర్ముగం, తదితరులు పాల్గొన్నారు.

ఈ శనివారం 5 న జాతీయ లోక్ అదాలత్ కక్ష దారులు మరియు అన్ని శాఖల అధికారులు ఉపయోగించుకోవాలని తెలిపిన 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్

శ్రీకాళహస్తి జూలై 3, మనం న్యూస్, రాబోవు శనివారం జూలై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ పోలీసులు మరియు న్యాయవాదుల సమావేశంలో తెలిపారు. అలాగే అన్ని శాఖ అధికారులకు పై కార్యక్రమం ఉపయోగించుకోవాలని ఆదేశాలు అందించారు

# శ్రీ కిరాతవారాహి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం

**వారాహి అమ్మవారి సేవలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ**

**వర్చువల్ గా అమ్మవారిని దర్శించుకున్న పదివేల మంది విదేశీయులు.**







రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శ్రీ వారాహి దేవి నవరాత్రుల ఉత్సవాలలో గురువారం శ్రీ కిరాత వారాహి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వారాహి దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాలు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామిలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. ఉదయం 10 గంటలకు రాష్ట్ర గ్రీన్ మరియు బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవులు అమ్మవారి సేవలో శ్రీ వారాహి అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, ఓం శక్తి నామ స్మరణల నడుమ ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ కిరాత వారాహీ దేవికి దర్బారు సేవ నిర్వహించారు. శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను వర్చువల్ గా పదివేల మంది విదేశీయులు అమ్మవారిని దర్శించుకున్నట్లు శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు తెలిపారు.. శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు భక్తులందరికీ అమ్మవారి తీర్థప్రసాదాలు, పసుపు, కుంకుమ, బొందారాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహకులు శ్రీకాంత్, ప్రసాద్, సుధారాణి భక్తులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన గంధమనేని జయశంకర్ నాయుడు



ఎస్ఆర్ పురం జూలై 3 మనం న్యూస్...ఎస్ఆర్ పురం మండలం చొక్కామడుగు గ్రామంలో గురువారం ఉదయం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ప్రారంభించారు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాలతో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తిలో ఏ ఏ సంక్షేమ పథకాలు వచ్చాయి అని ప్రతి ఇంటి వద్ద గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన ఒక సంవత్సరంలో తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం యువతకు ఉద్యోగాల రైతు సంక్షేమం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ రాయలసీమకు నవోదయం కర్నూలు హైకోర్టు బెంచి అసెంబ్లీలో తీర్మానం 3873 కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టుకు పనులు ఆరు లక్షల మూడు ఎకరాలకు నీరు ఓర్వకల్లు కొప్పర్తి పారిశ్రామిక వాడలు డ్రిప్ ఇరిగేషన్ వంటి అనేక కార్యక్రమాలను తెలుగుదేశ ప్రభుత్వం చేస్తున్నదని తెలిపారు ..ఈ కార్యక్రమంలో గంధమనేని రాజశేఖర్ నాయుడు గంగాధర నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు, బాలాజీ నాయుడుమండల ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు హేమాద్రి యాదవ్ పైనేని మురళి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటాచలం, కే యం రవి, యువత ప్రధాన కార్యదర్శి బాబు మాజీ సర్పంచ్ కుప్పయ్య, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగరాజు, బూత్ కన్వీనర్ గజేంద్ర, మారయ్య అరుణ్, మాధవ, చిన్నబ్బరాజు, ధనరాజ్ దివాకర్ జ్యోతిష్ గణేష్ గోపి నోమేష్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, విజయ్ రెడ్డి వెంకటేష్, రవి నాయుడు,మభు బాషా,దాము,రమేష్,వెంకటేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్‌ను జయించండి

### వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణారెడ్డి

### పారవోలు, జంగాలపల్లి గ్రామాల్లో పింక్ బస్సుల సేవలు



తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో పింక్ బస్సుల ద్వారా నిర్వహిస్తున్న ఉచిత స్క్రీనింగ్ కార్యక్రమాల ద్వారా అవగాహన పెంచుకుని క్యాన్సర్‌ను జయించాలని వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణారెడ్డి కోరారు. వెంకటగిరి మండలం బంగారుపేట పిహెచ్ సి పరిధిలోని పారవోలు, జంగాలపల్లి గ్రామాల్లో గురువారం ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.

## నేడు అర్జున తపస్సు



శ్రీకాళహస్తి జూలై 3 మనం న్యూస్ : శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజుల వార్షిక ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు అయిన శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు అర్జున తపస్సు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేస్తున్నారు అర్జునుడు తపస్ అనేది మహాభారతం లో ఒక ముఖ్యమైన సన్నివేశం అర్జునుడు శివుడు నుండి పాశుపతాస్త్రం పొందడానికి తపస్సు చేస్తాడు ఆ సన్నివేశాన్ని నేటి సాయంత్రం నాలుగు ఐదు మధ్యలో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు ఆలయ ఆవరణలో తాటి చెట్టును ప్రతిష్ఠించి అర్జున వేషధారి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ భాగవత పద్యాలను వల్లిస్తూ నిమ్మ పండులను భక్తులపై విసిరే కార్యక్రమం చేస్తారు ఈ కార్యక్రమానికి పట్టణంలో నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు శుక్రవారం రాత్రి ఆలయంలో అలుగు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారు వీరికి ఎలాంటి అవాంచిన సంఘటన జరగకుండా ఆలయ అధికారులు పోలీసు సిబ్బంది తగు ఏర్పాట్లు చేస్తున్నారు

## జిల్లాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్ కు దిశా నిర్దేశం

### తిరుపతి కలెక్టరేట్ నుంచి పాల్గొన్న కలెక్టర్



తిరుపతి కలెక్టరేట్, జూలై 03 (మనం న్యూస్) ఏపీ సచివాలయంలోని నుంచి పి 4, పాజిటివ్ పర్సెప్షన్, అన్యువల్ క్రెడిట్ లైవ్ హుడ్ యాక్షన్ ప్లాన్ అండ్ మైక్రో క్రెడిట్ ప్లాన్, ఫేషియల్ రికైసేషన్, రిలయన్స్ సిబిజి ప్రాజెక్ట్ ల్యాండ్ అక్విజేషన్ సోలార్ ప్రాజెక్ట్, మూన్సూన్ ప్రిపరేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దిశా నిర్దేశం చేశారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో మునిసిపల్ కార్పొరేషన్ లలో కమిషనర్లు అందరూ వెళ్లి మునిసిపల్ పరిధిలో పరిశీలించాలని పారిశుద్యం ప్రజలకు అవగాహనా కల్పించాలని అలాగే నగర పాలక సంస్థలలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేయాలని ప్రభుత్వ కార్యదర్శి సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలోని అన్ని కార్పొరేషన్లను తనిఖీ చేస్తామని పారిశుద్యం ప్రజలకు అవగాహనా కల్పిస్తామని అలాగే నగర పాలక సంస్థలలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలా దేవి, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఎ పిడి శోభన్ బాబు, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్ రవికుమార్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి



శ్రీకాళహస్తి, జులై 03,మనం న్యూస్. ఈ నెల ఐదున నిర్వహించనున్న లోక్ ఆధాలాత్ ను కక్ష దారులు, అన్ని శాఖల అధికారులు ఉపయోగించుకోవాలని 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. గురువారం అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ పోలీసులు, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూసుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జూలై 5వ తేదీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్ , క్రిమినల్, చెక్ బౌన్స్, బ్యాంకు శాఖలకు సంబంధించి ఫ్రీ లిటికేషన్ కేసులు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని కచ్చిదారులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో సమస్యలు పరిష్కరించుకుంటే సమస్య పూర్తి కావడంతో పాటు అపీల్ చేసుకునే అవకాశం కూడా ఉండదని తెలిపారు. జూలై 5వ తేదీ ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు జరిగే ఈ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## మాజీ మంత్రి రోజాని కలిసిన మండల యూత్ అధ్యక్షులు గజేంద్ర

### వైయస్సార్ పార్టీకి అండగా నిలుస్తాం



బంగారు పాల్యం జూలై 3 మనం న్యూస్ ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఆర్కే రోజాను గురువారం బంగారుపాలెం మండలం వైయస్సార్ పార్టీ యువత అధ్యక్షులు గజేంద్ర. ఆర్కే రోజాను కలిశారు. ఈ సందర్భంగా గజేంద్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీకి ప్రతి కార్యకర్త. నాయకులు అండగా ఉండి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా. వైయస్సార్ పార్టీ అఖండ మెజార్టీ గెలిపిస్తామని అన్నారు. అనంతరం ఆర్కే రోజును కలసి పార్టీ కోసం కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## శ్రామికులకు వేతనంరూ. 300 రూపాయలు గిట్టుబాటు అయ్యేటట్లు పనులు చేయించాలి

### పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్.



బుచ్చినాయుడు కండ్రిగ, జులై 03,మనం న్యూస్. శ్రామికులకు వేతనంరూ. 300 రూపాయలు గిట్టుబాటు అయ్యేటట్లు పనులు చేయించాలని పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. మండలంలోని పల్లమాల పంచాయతీ లోని చెరువు లో జరుగుతున్న పూడిక తీత, కట్ట బలోపేతం పనులను గురువారం ఎంపిడిఓ వెంకటరత్నమ్మతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో పథక సంచాలకులు మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్ గా ఏర్పడి ముగ్గురు శ్రామికులు గడ్డపార పని ముగ్గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ,నాలుగు రు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు సి.వి.శ్రీనివాస ప్రసాద్ తెలియజేసారు. అనంతరం ఆది లక్ష్మమ్మ ఇంటి వద్ద వర్మీ కంపోస్ట్ పిట్ ను పరిశీలించి, ప్రతీ ఇంటి వద్ద వర్మీ కంపోస్ట్ పిట్ లూ త్రవ్వుకోవాలని తెలియజేసారు. కార్యక్రమం లో పల్లమాల పంచాయతీ సెక్రటరీ జలశ్రీ, అధనపు కార్యక్రమాధికారి అవిలాల దేవరి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ భానుశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ మధుసూదన్, ఫీల్డ్ అసిస్టెంట్ భారతి,రవి, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ముగిసిన తరువాత ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ



(చిత్తూరు,జూలై03,మనం న్యూస్) : "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి మీ ఎమ్మెల్యే" కార్యక్రమ షెడ్యూల్ కారణంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం "ప్రజా దర్బార్ లో "ప్రతి శుక్రవారం నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సాధించిన విజయాలను వివరిస్తున్నారు. ఇదే సమయంలో ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం షెడ్యూల్ ముగిసిన అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందన్నారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలు పైవిషయాన్ని గమనించాలని కోరారు.

## సుపరిపాలన కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం.

### ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.



శ్రీకాళహస్తి, జులై 03,మనం న్యూస్.సుపరిపాలన కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమనిఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజా సమస్యలను శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని వార్డు ప్రజలు దుశ్యాలవా తో సన్మానించి పూల వర్షంతో స్వాగతం పలికారు.కూటమి ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచిని వివరిస్తూ చేయబోయే మంచిని ప్రజలకు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీకాళహస్తి పట్టణం లో లా అండ్ ఆర్డర్ కంట్రోల్ చేయడంతో శ్రీకాళహస్తి లో రౌడీయిజం లేకుండా ఉందని ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో అబ్సర్వ్ అంకయ్య చౌదరి,పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్,క్లస్టర్ ఇంచార్జి కంటా రమేష్, యూనిట్ శ్రీనివాస్ రెడ్డి, చెంచయ్య నాయుడు, కాసారం రమేష్, దుర్గా,ప్రతాప్, షేకర్ అల్లి, సుబ్బయ్య, గోపినాథ్, రుకేష్, షఫీ, గోపి, యస్వంత్,అర్ముగం, జయప్రకాశ్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## టిబి రోగులకు పోషకాల వస్తు సామగ్రిని పంపిణీ చేసిన మెడికల్ ఆఫీసర్



వి కోట జూలై 3 మనం న్యూస్: వి.కోట సిహెచ్సి ప్రభుత్వాసుపత్రిలో జిల్లా క్షయ నివారణ అధికారి డా.వెంకట ప్రసాద్ సహకారంతో వి.కోట మండలంలోని ప్రస్తుతం టీబీ వ్యాధి మందులు వాడుతున్న వారిలో ఐదు మందికి న్యూట్రిషన్ సపోర్ట్ సరుకులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తులు మందులతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం వలన మంచిది టీబీ వ్యాధిని నియంత్రణ చెయ్యవచ్చునని డా.మురళి మెడికల్ ఆఫీసర్ అన్నారు. గురువారం క్షయ వ్యాధి రోగులకు పౌష్టికాహారం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ రెండు వారాలు మించి దగ్గు,జ్వరం,ఆకిలి లేకపోవడం,బరువు తగ్గడం ఈ లక్షణాలు ఉంటే దగ్గరలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో గళ్ళ పరీక్ష చేయించుకోవాలన్నారు.వ్యాధి నివారణ అయితే మందులు 6 నెలలు ఉచితంగా ఇస్తామని చెప్పారు.దానితో పాటు కేంద్రము నుండి క్షయ వ్యాధి రోగికి నెలకి రూ.1000/- వారి బ్యాంకు ఖాతాకు జమ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ హరిప్రసాద్,యువరాజు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం యాక్షన్ ప్లాన్ పై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి, జులై 03,మనం న్యూస్. పట్టణం పంచాయతీరాజ్ అతిథి గృహ%శీ% లో గురువారం స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా శ్రీ కాళహస్తి నియోజకవర్గం యాక్షన్ ప్లాన్ పై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీ కాళహస్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్పీలకు ట్యాబులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

## రాయచోటి పట్టణంలో నిర్వహించిన ఇంటి సోదాలపై మీడియా సమావేశం

### వివరాలు వెల్లడించిన కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్,. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు .



రాయచోటి జులై 03 మనం న్యూస్: జూన్ 30న తమిళనాడు పోలీసులు పలు బాంబు పేలుళ్ల కేసుల్లో నిందితులపై జారీ చేసిన అరెస్ట్ వారెంట్లను అమలు చేశారు ఈ నిందితులు 1999 నుండి పరారీలో ఉండగా వారు గత 20 సం. గా రాయచోటి పట్టణంలో తప్పుడు పేర్లతో అబూ బకర్ సిద్ధిక్ అమానుల్లా పేరుతో మహమ్మద్ అలీ మంసూర్ పేరుతో) నివసిస్తున్నారువిశ్వసనీయ సమాచారం అందిన తర్వాత అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి రాయచోటిలోని కొత్తపల్లి మరియు మహబూబ్ బాషా వీధిలో ఉన్న నిందితుల ఇళ్లను చట్టపరమైన విధానాల ప్రకారం శోధించారు ఈ గృహశోధనలో భారీ మొత్తంలో విస్ఫోటక పదార్థాలు లభించాయి వీటిని ఉపయోగించి పేలుడు పరికరాలు (%×జుణం%) తయారు చేయవచ్చునుఈ పదార్థాలు భారతదేశ పౌరుల ప్రాణాలకు తీవ్ర ప్రమాదాన్ని కలిగించే స్థాయిలో ఉన్నాయి ఈ శోధనతో దేశ స్థాయిలో ప్రమాదం నివారించబడింది. అబూ బకర్ సిద్ధిక్ అలియాస్ అమానుల్లా మరియు మహమ్మద్ అలీ అలియాస్ మంసూర్ అనే ఉగ్రవాదుల కార్యకలాపాలకు సంబంధించి ఈ సామగ్రిని పోలీస్ బృందం స్వాధీనం చేసుకుంది. వీరు "అల్ ఉమ్మా" అనే తీవ్రవాద సంస్థతో అనుబంధం కలిగినవారిగా గుర్తించబడ్డారు

## శ్రీ చైతన్య స్కూల్లో గ్రీన్ ఇండియా మిషన్




శ్రీకాళహస్తి జూలై 3, మనం న్యూస్, పట్టణంలోని జయరాంరావు వీధిలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో గ్రీన్ ఇండియా మిషన్ ప్రోగ్రామ్ పేరు తో విద్యార్థుల చేత స్కూల్ ప్రాంగణం లో గురువారం మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా గొ గ్రీన్ క్లీన్ ఇండియా అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ సుకన్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుకన్య మాట్లాడుతూ పిల్లలకి పర్యావరణ మార్పులను ఎదురుకునేందుకు వాతావరణం లో కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు ఇది సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, డీన్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి లత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ గౌరి, ఏవో శివకృష్ణ,అర్చన పాల్గొని విజయవంతం చేశారు.

## తాత్కాలికంగా సమ్మె వాయిదా

### స్విమ్స్ డైరెక్టర్, ఏఎస్పి, ఆర్డీవో ల అభ్యర్థన మేరకు తాత్కాలికంగా సమ్మె వాయిదా రిలే నిరాహార దీక్షలు కొనసాగింపు.

### కార్మికుల సమక్షంలో హామీ ఇచ్చిన స్విమ్స్ డైరెక్టర్ ఆర్వి కుమార్, ఆర్డీవో రామ్మోహన్, ఏ ఎస్ బి మనోహరాచారి.



తిరుపతి జూలై 3 మనం న్యూస్ : ఉన్నతాధికారుల సూచన మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయాలని యధావిధిగా రిలే నిరాహార దీక్షలు కొనసాగించాలని స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, మరియు కార్మికులు తీర్మానించడం జరిగిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కార్మికులు వారి సమస్యలపై జూన్ 4వ తేదీ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని. పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం 14 రోజులు తర్వాత సమ్మెలోకి పోయే అవకాశం ఉన్న రోగుల ఇబ్బంది రీత్యా చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకుందామని రెండుసార్లు డీసీఎల్ కార్యాలయం వద్ద చర్చలు జరిగిన ఆ చర్చలలో కూడా కార్మికుల సమస్య ఏమిటంటే ఒకటి పరిష్కారం కాలేదని అన్నారు. డీసీఎల్ కార్యాలయంలో రెండుసార్లు జరిపిన జద్చర్ల సంస్ పరిష్కారం కాకపోవడంతో జూన్ 26వ తేదీన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. 30వ తేదీ నుంచి సమ్మె లేక పోతామని ప్రకటించాం అయితే ఉన్నతాధికారులతో కొత్త కమిటీ ఏర్పాటు కావడంతో వారి రెండు రోజులు సమయం కావాలని కోరడంతో జూలై ఒకటవ తేదీ నుంచి ప్రతి రోజు గంట పాటు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగిందని అన్నారు. జూలై రెండవ తేదీ బుధవారం సాయంత్రం టీటీడీ సిమ్స్ యాజమాన్యాలు అనూహ్యంగా ఎస్మా చట్టం ప్రయోగిస్తామని కార్మికులను విధుల నుండి తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేసి బెదిరించడంతో కార్మికులు తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు ఉదయం నుండి ఎమర్జెన్సీ మినహా అన్ని వార్డులలో విధులు బహిష్కరించి ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సమ్మె చేయడం జరిగిందని అన్నారు. 12:30 గంటలకు సిమ్స్ యాజమాన్యం ఏఎస్పి, ఆర్డీవోలు నాలుగున్నర గంటల వరకు చర్చలు జరిపి కార్మికులు చేస్తున్న సమ్మె చట్టబద్ధమైనది వారి కోర్కెలు న్యాయమైనవని వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత కూడా మాదేనని వెంటనే ఈ సమస్యను టిటిడి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సిమ్స్ డైరెక్టర్ ఆర్.వి కుమార్, ఆర్డీవో రామ్మోహన్, ఏ ఎస్ బి రవి మనోహర్ ఆచారి కార్మికుల సమ్మె వద్దకు వచ్చి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వెంటనే ఈ సమస్యను టిటిడి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని కార్మికుల సమక్షంలో హామీ ఇవ్వడం జరిగింది. రోగులు కార్మికుల పెద్ద మనసు చేసుకొని విధులలోకి వెళ్లాలని ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పడంతో వెంటనే సిమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సమావేశం జరిపి ఉన్నతాధికారుల హామీ మేరకు రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమ్మెను తాత్కాలికంగా విరమించి రిలే నిరాహార దీక్షలను కొనసాగించాలని వారి కమిటీ కార్మికులందరూ కూడా తీర్మానించడం జరిగిందన్నారు.

యాజమాన్యం జరిపిన చర్చలలో సిఐటియు నేతల కందారపు మురళి, వందవాసి నాగరాజు, టి సుబ్రమణ్యం, కే వేణుగోపాల్, సిమ్స్ కార్మికులు రవి సూరి ముత్తు గోపి వేలు కోటయ్య జయమ్మ వెంకటేష్ మునికృష్ణ మునేంద్ర జనార్ధన్ వెంకటేష్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.